క్లుప్తంగా

'అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయి'

ఎల్లారెడ్డిపేట: అధికార బీఆర్‌ఎస్ విధానాలపై తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని బీజేపీ అధికార ప్రతినిధి నేవూరి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేటలో శనివారం మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సబ్బండ వర్గాలు పోరాడాయని గుర్తు చేశారు. ఉద్యమ ఆశయాలు నెరవేరలేదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను చిత్తుగా ఓడించాలని కోరారు.

బాధిత కుటుంబానికి చేయూత


గొల్లపల్లిలో సాయమందిస్తున్న కార్మికులు

కోనరావుపేట: గొల్లపల్లి(వట్టిమల్ల) గ్రామానికి చెందిన బండ నాగరాజు కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చేయూతనందించారు. నాగరాజు రెండు కిడ్నీలు చెడిపోయి ఇటీవల మృతిచెందాడు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో రూ.5 వేల నగదు, రెండు బియ్యం సంచులు అందజేశారు. కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బెల్టుల అందజేత


పాఠశాలలో పూర్వ విద్యార్థులు

వేములవాడఅర్బన్: మల్లారం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పూర్వ విద్యార్థులు స్కూల్ టై, బెల్టులు, ఐడీ కార్డులను శనివారం అందజేశారు. రాజు, రవి, రమేశ్, చలపతి నరేశ్, రాశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఫోన్ల అప్పగింత


వంశీకి ఫోన్ అందిస్తున్న ఎస్సై మారుతి

వేములవాడఅర్బన్: సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు బాధితులకు పోలీసులు వాటిని అందజేశారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన వంశీ తన మొబైల్ ఫోన్‌ను వేములవాడ రూరల్ మండలం పరిధిలో పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ ద్వారా వెతికి బాధితుడికి శనివారం అప్పగించినట్లు వేములవాడ రూరల్ ఎస్సై మారుతి తెలిపారు.


రాములుకు ఫోన్ అందిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు బండి రాములుకు శనివారం తంగళ్లపల్లి ఎస్సై వి.వెంకటేశ్వర్లు ఫోన్ అందజేశారు. సెంట్రల్ ఏక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ద్వారా సెల్‌ఫోన్ గుర్తించి బాధితుడికి అందజేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ఇటీవల ఇద్దరు చనిపోగా వారి కుటుంబాలను సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బుర్క లింగం, జంగం లక్ష్మీనర్సవ్వ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాలను పరామర్శించిన కృష్ణారెడ్డి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. బుర్క ధర్మేందర్, గుంటుక రామరాజం, గడ్డం జితేందర్, కొర్రి ప్రమోద్, రేసు జగన్, బుర్క ఎల్లం, కొత్త శ్రీనివాస్, కొంపల్లి రమేశ్, ఈసరి కిరణ్, గడ్డం వెంకటేశ్, ఈసరి నరేందర్, గుంటుక రవి, బుర్క సతీశ్, క్యారం రాకేశ్ పాల్గొన్నారు.

కొనుగోళ్లకు ప్రా'ధాన్యం'


గంభీరావుపేటలో ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం

పారదర్శకంగా చేపట్టాలి



రైతులకు నష్టం జరగకుండా అధికారులు కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి. తరుగు పేరిట కోతలు విధించకుండా చూడాలి. కొనుగోళ్లను వేగవంతం చేసి రైసుమిల్లులతో త్వరగా ధాన్యం దించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాం. కేంద్రాల్లో నీడ, నీరు, కరెంటు సౌకర్యాలు కల్పించాలి.

– రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ, గంభీరావుపేట

- 3.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ లక్ష్యం
- జిల్లాలో 258 కొనుగోలు కేంద్రాలు

గంభీరావుపేట(సిరిసిల్ల): వానాకాలం పంట చేతికొచ్చింది. పొలాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి ధాన్యం సేకరణకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. జిల్లాలో ధాన్యం సేకరణకు జిల్లా పౌర సరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలో వానాకాలం 1.7లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఈసారి 3.50లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించనున్నారు. వరి ధాన్యం కేంద్రాలకు చేరుతోంది. జిల్లాలో 258 కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు చేపట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఐకేపీ ద్వారా 45, సింగిల్‌విండోల ద్వారా 200, డీసీఎంఎస్ ద్వారా 9, మెప్మా ద్వారా 4 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించనున్నారు. రెండు రోజుల క్రితం జిల్లా ఉన్నతాధికారులు రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. కొనుగోళ్ల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచనున్నారు.


వరి కోస్తున్న హార్వెస్టర్

వసతులు శూన్యం

ప్రతి కేంద్రంలో రైతులు అసౌకర్యానికి గురి కాకుండా అధికారులు వసతులు కల్పించాల్సి ఉంది. ప్రతి ఏటా అధికారులు సౌకర్యాలు కల్పించకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడాల్సి వచ్చింది. ఈసారి పలుచోట్ల కేంద్రాలు ప్రారంభించారు. కానీ కేంద్రంలో భూమిని కూడా చదును చేయలేదు. పిచ్చి మొక్కలు తొలగించలేదు. కనీసం విద్యుత్ సౌకర్యం, తాగునీరు వసతులు కల్పిస్తారా లేదా అన్ని రైతులు ప్రశ్నిస్తున్నారు. స్థలాలు లేకపోవడంతో పలుచోట్ల రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరోబోసుకుంటున్నారు. చిరుజల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అన్నదాత మదిలో గుబులు పట్టుకుంది. అధికారులు కనీసం టార్పాలిన్లు కూడా సరఫరా చేయడం లేదు. మళ్లీ ధాన్యం తడిసే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతల భారం అధికంగా పడుతోంది. రైతులు పూర్తిస్థాయిలో హార్వెస్టర్లపైనే ఆధారపడి వరి కోతలు చేపట్టారు. ఒక్కో గంటకు రైతులు హార్వేస్టర్‌కు రూ.2వేలు చెల్లించాల్సి వస్తోంది.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


నాగారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో రాజేశం

కోనరావుపేట: నాగారం, మర్తనపేట, రామన్నపేట, సుద్దాల, మంగళ్లపల్లి గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీఈవో గాజుల రాజేశం శనివారం ప్రారంభించారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలన్నారు. డైరెక్టర్లు కాసారపు శ్రీనివాస్, గరుగుల నాగిరెడ్డి, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

యువ ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వీర్నపల్లి: స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ యూత్ అధ్యక్షుడు సామల్ల దేవరాజు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, శ్రీకాంత్, మనోహర్ ఆధ్వర్యంలో శనివారం యువ ఆత్మీయ సమ్మేళన పోస్టర్లు ఆవిష్కరించారు. దేవరాజు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలతో భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి వరుసలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నిలిపారన్నారు. ఈనెల 6న ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. జవహర్‌లాల్‌నాయక్ తండా, సీతారాంనాయక్ తండా గ్రామాల్లో బీఆర్‌ఎస్ పథకాల గురించి తండావాసులకు వివరించారు. యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న బీడీ కార్మికులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): పీఎఫ్ కలిగిన ప్రతి బీడీ కార్మికురాలికి జీవన భృతి ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై భారత ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బీడీ కార్మిక మహిళలు మాట్లాడుతూ.. రూ.3,016 భృతి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీఆర్‌టీ నాయకులు కొక్కుల ప్రసాద్, జిందం మల్లేశం, వెంగళ వెంకటేశం పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


ముస్తాబాద్: మాట్లాడుతున్న నర్సింహారెడ్డి


సిరిసిల్లఅర్బన్: మాట్లాడుతున్న తోట ఆగయ్య

ముస్తాబాద్: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అభ్యర్థించాలని బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో బీఆర్‌ఎస్ పట్టణ కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. మంత్రి కేటీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించేందుకు అందరూ పని చేయాలన్నారు. సర్పంచ్ సుమతి, మాజీ సర్పంచులు నల్ల నర్సయ్య, మట్ట రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ జానబాయి, మట్ట రాణి, దబ్బెడ రేణుక, మల్లేశ్, కొండ శ్రీను, సంతోష్‌రావు, రమేశ్‌రెడ్డి, భరత్, స్వామి, శేరయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయం

బీఆర్‌ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఎంపీపీ జనగామ శరత్‌రావు అన్నారు. ఆవునూర్, గూడెం, రామలక్ష్మణపల్లె గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కలకుంట్ల గోపాల్‌రావు, సర్పంచ్ కల్యాణి, మల్లారెడ్డి, శ్రీనివాస్, వేణు, రఘు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తో అన్ని వర్గాల అభివృద్ధి

సిరిసిల్లఅర్బన్: బీఆర్‌ఎఎస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి 9వ వార్డు పెద్దూరు బాబాజీకాలనీలో బీఆర్‌ఎస్ గడపగడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, రైతుబంధు అధ్యక్షుడు వోజ్జల అగ్గిరాములు, కౌన్సిలర్ సత్యనారాయణ, బోల్లి రాంమోహన్, బాలరాజ్‌గౌడ్, రమేశ్‌రావు, శ్రీనాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ విజయ, మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, దయాకర్‌రావు, రాజు, వెంకటస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కరపత్రం విడుదల చేశారు. మండల అధ్యక్షుడు మహ్మద్ హమీద్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎంపీపీ పడిగెల మానస రాజు, మైనారిటీ జిల్లా ఇన్‌చార్జి అంజద్ పాషా, మహమూద్, షాహిదా బేగం, ఎండీ అబుబకార్, బాసుమియా, నూరుద్దీన్, నాయకులు బండి జగన్, కందుకూరి రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టపై పూజలు

తెలంగాణలో బీఆర్‌ఎస్ సర్కారు మళ్లీ రావాలని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలని, మంత్రి కేటీఆర్ లక్ష ఓట్ల మెజారిటీ పొందాలని కోరుతూ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి గుడిలో చిన్నలింగాపూర్ బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, నాయకులు శ్యాగ దేవేందర్, ఏనుగు రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లిలో..

బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఎంపీపీ పడిగెల మానస, సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపెల్లి సరస్వతి కోరారు. శనివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో ప్రచారం నిర్వహించారు. మల్లాపూర్ ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, నాయకులు వెంకటరమణరెడ్డి, సురువు వెంకట్, కందుకూరి రామాగౌడ్, పడిగెల రాజు, బండి జగన్, కోడం సంధ్యారాణి, అబుబకార్, అనిల్, అంకారపు రవి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే చొప్పదండి అభివృద్ధి

బోయినపల్లి(చొప్పదండి): బీఆర్‌ఎస్‌తోనే చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు చెన్నాడి అమిత్ కుమార్ పేర్కొన్నారు. బూర్గుపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సర్పంచ్ అతికం లచ్చయ్య, ప్యాక్స్ చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, కొనుకటి లచ్చిరెడ్డి, డబ్బు సృజన్‌రెడ్డి, ముద్దం రవి, పెరుక మహేశ్, సంబ లక్ష్మీరాజం, గుంటి శంకర్, పెంచాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొలనూర్‌లో..

కోనరావుపేట: కొలనూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు వీరవేణి తిరుపతి, తాళ్లపెల్లి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సింగిల్‌విండో చైర్మన్ రాంమోహన్‌రావు, నాయకులు బుర్ర పవన్, బిట్ల బాబు, వీరవేణి రాజయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆశీర్వదించండి

ఎల్లారెడ్డిపేట: అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్ కోరారు. బండలింగంపల్లి, కోరుట్లపేట, సింగారం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అంధకారంగా మారుతుందన్నారు. మండల అధ్యక్షుడు కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచులు కొత్తపల్లి వాణి, నర్సాగౌడ్, నాయకులు అందే సుభాష్, నర్సింహారెడ్డి, నర్సింలు, మధు తదితరులు పాల్గొన్నారు.


గంభీరావుపేటలో నాయకుల ప్రచారం


గుడి వద్ద చిన్నలింగాపూర్ నాయకులు


బూర్గుపల్లిలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

'సిరిసిల్ల ఎంతో మారింది'

సిరిసిల్లటౌన్: రాబోయే ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ గెలుపుతో సిరిసిల్ల పట్టణం అభివృద్ధిలో మరింత పురోగమిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. శనివారం సిరిసిల్లలోని పలు వార్డుల్లో ఆమె గడపగడపకు ప్రచారం చేపట్టారు. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మేర్గు శేఖర్, గోషిక శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న జిందం కళ

ఉపాధిహామీ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం


ముస్తాబాద్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: గ్రామాల్లో కూలీలందరికీ పనులు కల్పించాలనే గొప్ప ఆశయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని తీసుకొచ్చిందని మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో ఉపాధిహామీ కూలీలతో శనివారం మాట్లాడారు. కాంగ్రెస్‌ను ఆశీర్వదించి చేయి గుర్తుకు ఓటేయాలని కోరారు. ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, బాల్‌రెడ్డి, రమేశ్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం

ఎల్లారెడ్డిపేట: మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. బాకూర్‌పల్లి తండా గ్రామంలో మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఇంటింటా పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు కేకే మహేందర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాజునాయక్, రాజేందర్, బాబా, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభిమాని ప్రచారం

వేములవాడ: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజుకు చేరగా.. శనివారం ఓ కాంగ్రెస్ అభిమాని జెండాలను తన బైక్‌కు కట్టుకొని వేములవాడ పట్టణంలో చక్కర్లు కొట్టారు.

నాగారంలో..

కోనరావుపేట: కాంగ్రెస్ నాయకులు శనివారం నాగారంలో ఇంటింటా తిరుగుతూ ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బొమ్మెన భాస్కర్‌రావు, మ్యాకల స్వామి, అప్పాల భూషణం, ప్రశాంత్, కొమ్ము చంద్రయ్య, మల్లయ్య, శేఖర్, బాస జనార్దన్, నర్సయ్య, హరీష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు

- రేపు మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరికలు
- ప్రాంతీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అనుచరులు

సిరిసిల్లటౌన్: భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్)లోకి ఇతర పార్టీల నుంచి భారీగా వలసలు పెరుగుతున్నాయి. ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారు. కాగా సోమవారం సిరిసిల్లకు మంత్రి కేటీఆర్ రానుండడంతో ఆయన సమక్షంలో పార్టీలో చేరేందుకు ఇతర పార్టీ నేతలు సిద్ధమయ్యారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ భవన్‌లో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వందలాది మంది గులాబీ కండువాలు కప్పుకోనున్నారు. ఓ ప్రాంతీయ పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షుడితోపాటు అతని అనుచరులు, వివిధ మండలాల నుంచి ఇతర ప్రతిపక్షాలు, ఇతర పార్టీల నుంచి నాయకులు బీఆర్‌ఎస్‌లోకి రాబోతున్నారు. ఈమేరకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితోపాటు చేరికల నిర్వహణ కమిటీ నాయకులు రంగాన్ని సిద్ధం చేసినట్లు సమాచారం. పార్టీల జెండాలు మారుస్తున్న నాయకులపై జిల్లాలో ఇప్పటికే చర్చలు ప్రారంభం కాగా.. అవి కార్యరూపం దాల్చుతుండటంతో ఎన్నికల వేడి రాజుకుంటోంది.

బహుజన సమాజ్ పార్టీ ప్రచారం


ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులు

వీర్నపల్లి: కంచర్ల గ్రామంలో సిరిసిల్ల నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య ఆధ్వర్యంలో శనివారం బహుజన సమాజ్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పాలకుల తప్పుడు హామీలు చెప్పి మరోసారి గద్దెనెక్కే కుట్ర జరుగుతోందని అన్నారు. దాన్ని ప్రజలు గమనించాలని, బీఎస్పీ ఎన్నికల మేనిఫెస్టోలో ఏ పార్టీ కూడా ప్రాధాన్యం ఇవ్వనటువంటి ఉచిత విద్య, వైద్యం, ఆర్థికంగా ఎదుగుదల కోసం ప్రాధాన్యమిచ్చామన్నారు. మండల అధ్యక్షుడు గజ్జెల దిలీప్, కొమ్ము దిలీప్, ప్రభాకర్, తుడుం తరుణ్ తదితరులు పాల్గొన్నారు.